


# నవతరం

తెలుగు దినపత్రిక

ప్రచురణ కేంద్రం: హైదరాబాద్ , రాజమండ్రి | సంపుటి : 12 | సంచిక : 286 | ఆదివారం 15-2-2026 | పేజీలు : 4 | వెల : 5-00

## ఏమాత్రం అవకాశమున్నా వదలొద్దు

- హంగ్ వచ్చిన మునిసిపాలిటీలు,
- కార్పొరేషన్లలో కాంగట?స్రకు సాఫీగా అధికారం దక్కాలి
- ఎవరొచ్చినా కాదనకుండా పార్టీలో చేర్చుకోవాలి
- కొత్తగూడెం సీపీఐకి.. భైంసా మజ్లి?సకు ఇద్దాం
- మంత్రులు బాగా పనిచేశారు.. భేష్
- పురపాలక సంఘాలను దేశంలోనే
- ఆదర్శంగా తీర్చిదిద్దేలా చర్యలు చేపడదాం
- ఇదే ఊపుతో పరిషత్ సంగ్రామంలో గెలుద్దాం
- త్వరలోనే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు!
- మంత్రులతో భేటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి




హైదరాబాద్**నవతరం**

రాష్ట్రంలో హంగ్ ఫలితాలు వచ్చిన మునిసిపాలిటీలు, కార్పొరేషన్లను 'చే'జిక్కించుకోవాలని.. కాంగ్రెస్‌కు సాఫీగా అధికారం దక్కేలా చూడాలని మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఏమాత్రం అవకాశమున్నా వదులు కోవద్దని.. పార్టీపై అభిమానంతో ఎవరొ చ్చినా కాదనకుండా చేర్చుకోవాలని సూచించారు. నిజామాబాద్ కార్పొరే షన్‌లో మజ్లిస్ తోడు అవసరమైన నేపథ్యంలో కాంగ్రెస్‌కు మేయర్, మజ్లిస్ కు డిప్యూటీ మేయర్ పదవులు దక్కేలా చూసుకోవాలని చెప్పారు. కరీంనగర్ కార్పొరేషన్, బోధన్, జగిత్యాల, జహీరాబాద్‌లో మజ్లిస్ సహకారం తీసుకుని, భైంసా మునిసిపాలిటీని మజ్లిస్ కు ఇద్దామని నిర్దేశించారు. మునిసిపల్ ఎన్నికల ఫలితాలపై శనివారం హైదరాబాద్‌లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో మంత్రులతో సీఎం సమావేశమయ్యారు. భేటీకి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, వివేక్ వెంకటస్వామి, మహ్మద్ అజారుద్దీన్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేశ్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రణాళిక సంఘం వైస్‌ఛైర్మన్ చిన్నారెడ్డి హాజరవగా, వర్చువల్ విధానంలో మంత్రులు ఉత్తమ్, తుమ్మల, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హంగ్ ఫలితాలు వచ్చిన మునిసిపాలిటీలపై చర్చించారు. హంగ్ ఫలితాలు వచ్చిన మునిసిపాలిటీలు, కార్పొరేషన్లను దక్కించుకునే బాధ్యతలను మంత్రులు, నేతలకు సీఎం అప్పగించారు.

## ఆదాయం తక్కువ - ఖర్చులు ఎక్కువ

- అది వారసత్వంగా వస్తున్న ప్రక్రియ
- ఉన్నంతలో మెరుగైన బడ్జెట్ అందించాం
- బడ్జెట్‌పై సిఎం చంద్రబాబు వ్యాఖ్యలు



అమరావతి,ఫిబ్రవరి1**నవతరం**

ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని ఏపీ సీఎం చంద్రబాబు (తెలిపారు. రెండుమూడేళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతామన్నారు. వైకాపా విధ్వంసం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం పడుతుందని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ.. ఇబ్బందులు అధిగమించి ఇప్పుడిప్పుడే ట్రాక్ ఎక్కుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సమస్యలు ఇంకా చాలా ఉన్నాయని చెప్పారు. ఆదాయం తక్కువ - ఖర్చులు ఎక్కువ అనేది వారసత్వంగా వచ్చింది. కేంద్ర సహకా రంతో మేనేజ్ చేసుకుంటూ వస్తున్నాం. వ్యవసా యం, సేవారంగాల నుంచి ఎక్కువ ఆదాయం రావాలి. రెండుమూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుంది. అక్కడి రోడ్లను జాతీయ రహదారికి అనుసంధానిస్తున్నాం. అమరావతికి రాకపోకలు పెరిగి ఆదాయమూ వస్తుంది. అమరావతికి పశ్చిమ బైపాస్‌తో యాక్సెస్ పెరిగింది. ఇన్నర్, ఔటర్ రింగురోడ్డుతో మరింత పెరుగుతుంది. హార్టీకల్చర్ హబ్‌కు రూ.30వేల కోట్లు కేటాయించడం బాగుంది. రాయలసీమలో ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరికేది కాదు. 2014-19 మధ్య కూడా రెయిన్ గన్స్‌తో పంటలు కాపాడే పరిస్థితి ఉండేది.
అప్పుడే హంద్రీనీవాను సీరియస్‌గా తీసుకున్నాం. వారికి తెలియని ఇంకొన్ని పారామీటర్లు కూడా నా వద్ద ఉన్నాయి. నేతలతో మానవీయ సంబంధం, మోటివేషన్.. భయం-భక్తిలా ఉండాలి. మంగళగిరి చీరలకు లోకేశ్ బాగా బ్రాండింగ్ కల్పిస్తున్నారని చంద్రబాబు తెలిపారు.

### రూ.1,60,504 కోట్ల విలువైన

## పనులకు కేబినేట్ ఆమోదం



న్యూఢిల్లీ,**నవతరం**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన శనివారం జరగిన కేంద్ర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీకి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, అశ్విని వైష్ణవ్ తదితరులు హాజరయ్యారు. ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయం పేరును 'సేవతీర్థ్'గా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే రూ.1,60,504 కోట్ల విలువైన పనులను చేపట్టాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది. అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రోహుపూర్-నుమాలిఘర్ మధ్య అండర్ వాటర్ రోడ్డు టన్నెల్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. 34 కిలోమీటర్ల మేర అండర్ వాటర్ టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ టన్నెల్ నిర్మాణంతో 250 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా 6 గంటల సమయం
పట్టే గమ్యస్థానాన్ని కేవలం 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది. బ్రహ్మపుత్ర నది కింద రైల్వేలైన్, నేషనల్ హైవే కోసం టన్నెల్‌ని నిర్మించనుంది.



## లాయర్ స్వప్న కేసులో నిందితుల అరెస్ట్

- హత్యకు ఉప యోగించిన కార్లు, ఫోన్లు స్వాధీనం
- న్యాయవాది స్వప్న హత్యకు భూ వివాదమే కారణమభూ
- వివాదం నేపథ్యంలోనే హత్య జరిగినట్లు పోలీసుల వెల్లడి

2లో

## బడ్జెట్ అంతా అంకెట గారడీ

**ప్రజలకు ఉపయోగపడేలా లేదు**
**ప్రజల ఆసక్తిని నీరుగార్చిన బడ్జెట్**
**విమర్శలు గుప్పించిన వైసిపి నేత బొత్స**



అమరావతి,**నవతరం**

: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్‌ను మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. వైసీపీ శాసనమండలి పక్ష నేత బొత్స సత్యనారాయణ బ్జడెట్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. శాసనమండలి మీడ ియా పాయింట్‌లో మాట్లాడిన ఆయన, ఈ బడ్జెట్ ప్రజల ఆశలను నెరవేర్చ లేదని ఆరోపించారు. బడ్జెట్ కోసం ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూ శారని, కానీ 1 నుంచి 8 పేజీల వరకూ ప్రభుత్వం తమను తాము పొగడుకోవడానికే, గత ప్రభుత్వాన్ని విమర్శించ డానికే ఉపయోగించిందని అన్నారు బొత్స? ప్రజలు అభివృద్ధి కోసం అధికారం ఇచ్చారని, కానీ బ్జడెట్‌లో మాత్రం అభివృద్ధి కంటే పేర్ల ప్రస్తావనలే ఎక్కువగా ఉన్నాయని విమర్శించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, నారా లోకేష్ పేర్లే పదేపదే ప్రస్తావిం చారని.. వాళ్ల డబ్బా కొట్టుకున్నారని బొత్స ఆరోపించారు. రైతులకు మద్దతు ధరపై ఎక్కడా స్పష్టత లేదని, సున్నా వడ్డీ రుణాలపై కేటాయింపులు కనిపించడం లేదని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో సున్నా వడ్డీ రుణాలు సమయానికి అందించామని, ఇప్పుడు వాటి ఊసే లేదని అన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో దౌర్జన్యాలు

- కాంగ్రెస్ అక్రమాలతో గెలుపు
- మాజీమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్


వివరాలు 2లో

## మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు



హైదరాబాద్,**నవతరం**

తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల ప్రభావం రానున్న అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలే దీనికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నుంచి పంచా యతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గణనీ యంఙ గా మెరుగుపడిందని కేటీఆర్ తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్స్‌అఫీషి యో ఓట్ల నమోదు విషయంలో సీఎస్, రాష్ట్ర ఎన్నికల సంఘంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ 30 మున్సిపాలిటీలకు పైగా సులువుగా గెలుచుకుంటుందని అనుకున్నప్పటికీ, కొంత తగ్గిందని కేటీఆర్ అన్నారు. హంగ్ వచ్చిన ప్రాంతాల్లో కూడా పరిస్థితి తమకు అనుకూలంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన మేర మున్సిపాలిటీలు రాలేదని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లో మినహాయించి బీజేపీ ప్రభావం ఎక్కడా అంతగా లేదని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయని తెలిపారు. కేసులో ఏమీ లేదని ఏసీబీ అధికారులే చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.

## సంపాదకీయం

# తొలిదశ నపార్లమెంట్ పమావేశాలు ముగింపు

పార్లమెంట్ బడ్జెట్ తొలిదశ సమావేశాలు ముగిసాయి. యధావిధిగా రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ ప్రసంగం, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం వంటివన్నీ యథాలాపంగా ముగించేశారు. నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్నట్లుగా..ఈ సమావేశాలను కూడా మొక్కుబడిగానే ముగించేశారు. బడ్జెట్ కేటాయింపుల్లో పెద్దగా మెరుపేలమీ లేవు. ప్రభుత్వం చెబుతన్నదే చర్వితచరణంగా చెబుతున్నారు. ఇకపోతే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ఒకటి ఈ సమావేశాల్లో ప్రధాన అంశంగా మారింది. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్నది ప్రధాన ప్రతిపక్షం ఆరోపణగా ఉంది. స్పీకర్, ప్రబుత్వానికి సంబంధించినంత వరకు ఇదో మరక లాంటిదే. చరిత్రలో ఫలానా స్పీకర్ తీరుపై అవిశ్వాసం పెట్టారని గుర్తుండిపోతుంది.నిజానికి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఎంతో ముఖ్యమైనవి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలోనే అనేక విషయాలు ప్రస్తావ-నకు వస్తాయి. పాలకపక్షాన్ని విపక్షాలు నిలదీస్తాయి. విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. అలాగే అవకాశం వచ్చేలా విపక్షం కూడా వ్యవహరించడం లేదు. చర్చ జరిగితే ప్రజల సమస్యలు దేశానికి తెలిసేవి. కానీ మొక్కుబడి సమావేశాలు సాగుతున్న తీరు దురదృష్టకరం. రాష్ట్రపతి ప్రసంగంపై రాజ్యసభలోనే ప్రధాని సమాదానం చెప్పి సరిపుచ్చారు. మోడీ అధికారంలోకి వచ్చాక విపక్షాల సమస్యలను ఆకళింపు చేసుకోవడమో లేదా, వారినుంచి చర్చను ఆహ్వానించడమో జరగడం లేదు. అర్థవంతమైన చర్చలను చూసి పార్లమెంట్ ఎన్నో ఏళ్లు గడిచి పోతున్నాయి. పార్లమెంటుకు ప్రధాని సమాధానం ఇవ్వకపోవడం చాలా బాధాకరం. ప్రతిపక్ష నేతగా రాహుల్ ప్రసంగానికి కూడా అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే విపక్షనేతను పార్లమెంట్‌కు అనర్హుడిని చేయాలని బిజెపి సభ్యుడు కూడా ప్రతిపాదించడం కేవలం కక్షసాధింపు చర్యగానే చూడాలి. తమ తప్పుల్ని కప్పి పుచ్చుకోవడానికి, వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి పాలకపక్షం చేస్తున్న ప్రయత్నాలు ఎంతోకాలం సాగవని గుర్తించాలి. అమెరికాతో ఒప్పందం కావచ్చు, యూరోపియన్ యూనియన్‌తో ఒప్పందం కావచ్చు..పార్లమెంటు చర్చించాల్సి ఉంది. ప్రభుత్వ తీసుకుంటున్న నిర్ణయాలపై చర్చ సాగాలి. కానీ అలా సాగడం లేదు. అధికార పార్టీ నేతలు అడుగడుగునా రాహుల్ గాంధీ నిలదీసి ప్రశ్నిస్తున్నారు. దానిబదులు అతను ఏం చెబుతాడో తెలుసుకుంటే బాగుండేది. రాహుల్ గాంధీ ఇస్తున్న వాయిదా తీర్మానాలు ఎలాగూ చర్చకు రావడం లేదు. కనీసం మరో విధంగా చర్చకు తీసుకునే అవకాశం గురించి రాహుల్ ఆలోచించడం లేదు. ఒకవేళ సమస్యలపై సిరయస్‌గానే చర్చ జరగాల్సి ఉంటే అందుకు అనేక రకాల మార్గాలు ఉన్నాయి. రూల్స్ పొజిషన్ ఉంది. అలా చర్చను కోరే అవకాశం సులువు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం పేర నడుస్తున్న ప్రహసనంలో ఏం జరిగిందో దేశ ప్రజలకు తెలియాలి. అమెరికా మధ్యంతర ఒప్పందం కారణంగా దాని ప్రభావం మనదేశ రైతాంగంపై పడుతుందన్న భావన ఉంది. అలాంటిదేమీ లేదని పాలకవర్గం చెబుతోంది. అవే విషయం పార్లమెంట్ వేదికగా చెప్పివుంటే బాగుండేది. దేశ ఉత్పత్తులపై సుంకాన్ని జీరో శాతానికి తేవడం అంటే.. ఇక్కడి చిన్న, సన్నకారు వ్యవసాయదారుల్ని, వ్యాపారుల్ని రోడ్డున పడేయడమేనని అంటున్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న అనేక సమస్యలకు పార్లమెంట్ చర్చల ద్వారా పరిష్కారం చూపాల్సి ఉంది. అమెరికాతో వాణిజ్య ఒప్పంద నిర్ణయం చిన్నవిషయం కాదు. ఇది కేవలం మోడీకి సంబంధించినది అస్సలే కాదు. పార్లమెంటును విశ్వాసం తీసుకోవాల్సింది. కీలకమైన విషయాల్లో ఈ దేశ పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోవడం అవసరం. కానీ అలా జరగడంలేదు. వాణిజ్య ఒప్పందం కోసం రష్యాతో చమురు కొనుగోళ్లు తగ్గించినా అమెరికా మనల్ని పాకిస్తాన్‌తో సమానంగా చూడడం దురదృష్టకరం. ఇప్పుడు ప్రధానిగా ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మోడీపై ఉంది. అనేక సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌కు అవకాశం కల్పించాలి. ప్రజల అనుమానాలు నివృత్తి చేయాలి. దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నట్లు వస్తున్న ఆరోపణలకు సవివరమైన సమాధానం రావాల్సి ఉంది.

# శివరాత్రి రుద్రుడికి ప్రీతకరం

**ఉపవాసంతో స్వామికి అర్చన మంచిది**

ద్రాక్షారామం,ఫిబ్రవరి14:శివుడికి ఎంతో ప్రీతికరమైన రోజు మహా శివరాత్రి. హిందువులు పెద్ద పండుగల్లో శివరాత్రి ఒకటి. పార్వతీదేవిని శివుడు పెళ్లాడిన రోజునే ఈ పండుగగా జరుపుకుంటారు. అలాగే శివపురాణంలో మహాశివరాత్రికి సంబంధించి ఇంకొన్ని కథలు కూడా ఉన్నాయి. మాఘమాసంలోని కృష్ణ పక్ష చతుర్దశి రోజున మహా శివరాత్రి వస్తుంది. ఈ రోజున శివుడిని భక్తి, పూజలతో కొలిస్తే అంతా మంచి జరుగుతుందని నమ్ముతారు. ఈ ఏడాది అలాంటి పవిత్రమైన రోజు ఫిబ్రవరి 15న వచ్చింది. దేశమంతటా శివాలయాల్లో పెద్ద ఎత్తున శివరాత్రి సంబరాలు జరుగుతుంటాయి. శివరాత్రి అనగానే అందరికీ వెంటనే గుర్తొచ్చేది. ఉపవాసం, జాగరణ. ఈ రోజున ఉపవాసం ఉండి, రాత్రి జాగరణ చేస్తే పుణ్యం దక్కుతుందని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు.శివరాత్రి నాడు తెల్లవారుజామునే లేచి, స్నానం చేసి ఆ తర్వాత శివరాత్రి వ్రతాన్ని మొదలుపెట్టాలి. ఈ వ్రతం చేసేటప్పుడు ఉపవాసం, జాగరణం, బ్రహ్మచర్యం అనే నియమాలు పాటించాలి. ఇంట్లోనే గానీ, ఆలయంలోగానీ వ్రతాన్ని ఆచరించవచ్చు. రాత్రంతా జాగరణం ఉండి, ఉదయాన్నే స్నానం చేశాక మళ్లీ పూజ చేసి వ్రతాన్ని విడవాలి. అన్నం లాంటి రోజూ తీసుకునే ప్రధాన ఆహారం కాకుండా పాలు, పండ్లు మాత్రమే, అదీ సాయంత్రం పూటనే తీసుకోవాలి. ఇతరులతో దైవ సంబంధమైన మాటలనే ఎక్కువగా మాట్లాడితే మంచిది. ఓం నమః శివాయ మంత్రాన్ని జపిస్తూ ఉండాలి.అనారోగ్యంతో ఉన్నప్పుడు ఉపవాసం ఉండకండి. ప్రస్తుతం జీవన ప్రమాణాల దృష్ట్యా పెరుగు, మజ్జిగ, కొబ్బరి నీరు డ్రై ఫ్రూట్స్ వంటివి కూడా తినవచ్చు. శివరాత్రి మరుసటి రోజు సూర్యోదయం అయిన తరువాత ఉపవాస దీక్షను విరమించాలి. మహాశివరాత్రి ఉపవాస సమయంలో కొన్ని ఆహారాలను ఖచ్చితంగా తినకూడదు. వీటిలో గోధుమలు, బియ్యం, పప్పులు మరియు పప్పుధాన్యాలు వంటి ధాన్యాలు ఉన్నాయి. ఉల్లిపాయలు, వెల్లుల్లి , ఉడికిన పదార్థాలను తినకూడదు. ఇంకా వీటితో పాటుగా మద్యం, పొగాకు వంటి వాటికి దూరంగా ఉండాలని పండితులు చెబుతున్నారు. శివరాత్రికి చేసే జాగరణ మనలో ఉన్న శివత్వాన్ని జాగృతం



చేస్తుంది. జాగరణం మనలో ఉన్న శివుడిని జాగృతం చేస్తుంది, తమస్సును తొలగిస్తుంది. సినిమాలు చూస్తునో, పిచ్చి కబుర్లు చెప్పుకుఒంటూనో, కాలక్షేపం చేస్తూనో చేసే జాగరణకు అది జాగరణ అవ్వదు, కాలక్షేపం మాత్రమే అవుతుంది. అప్పుడు పుణ్యం రాకపోగా, ఆ సమయంలో మట్లాడిన చెడు మాటల వలన పాపం వస్తుంది. శివరాత్రి మరునాడు ఉదయం శివాలయాన్నిసందర్శించి, ప్రసాదం తీసుకుని, ఇంటికి వచ్చి భోజనం చేసి ఉపవాస వ్రతం ముగించాలి. అందరూ గుర్తుపెట్టుకోవలసిన ముఖ్య విషయం, శివరాత్రి నాడు ఉపవాసం, జాగరణ చేసినవారు, తరువాత రోజు రాత్రి వరకు నిద్రించకూడదు. అప్పుడే సంపూర్ణఫలం దక్కుతుందని చెప్తారు.

# మున్సిపల్ ఎన్నికల్లో దౌర్జన్యాలు

సిద్దిపేట,ఫిబ్రవరి14 మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ పలు దౌర్జన్యాలకు పాల్పడిందని, డబ్బులు, మద్యం ఏరులై పారించిందని మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అబద్దాల పునాదులు మీద పుట్టి అన్ని దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని అధికారం నడిపిస్తుందని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో గుడ్డిలో మెల్లలాగా కాంగ్రెస్ గెలిచిందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా పోరాటం చేసి గెలుపొందారని కొనియాడారు. రాజకీయ వ్యవస్థలో ప్రభుత్వాలు ఎపుడు కూడా శాశ్వతం కాదు. ప్రజలు శాశ్వతం. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కి సరైన గుణపాఠం చెబుతారని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ఎక్కడ ఒక్క ప్రాజెక్ట్ నిర్మించిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఫ్రీ టికెట్ పెట్టి పురుషులకు డబుల్ రెట్లు పెంచారని ఆరోపించారు .కేసీఆర్ పాలనలో ఎన్నో అద్భుతాలు చూశారని, రాష్ట్రం సాధించడం ఒక్క అద్భుతమైన ఘట్టమని, తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని అనేక ప్రాజెక్ట్ లు నిర్మించారని తెలిపారు. గతంలో నీరు, విద్యుత్ లేక రైతులు ఇబ్బంది పడ్డారని, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడితే కేసీఆర్ పంట సహాయం చేశారని గుర్తు చేశారు

.తాను టీడీపీ లో ఉన్నపుడు 5గంటలకు మించి విద్యుత్ రాకపోయేదని వివరించారు. రియల్ ఎస్టేట్ రంగం కాంగ్రెస్ ప్రభుత్వంలో కుదేలయింది ని, కేసీఆర్ హయాంలో భూముల ధరలు ఆకాశాన్ని అంటితే కాంగ్రెస్ హయాంలో భూముల ధరలు పడిపోయాయని అన్నారు. సిద్దిపేటను హరీష్ రావు బాగా అభివృద్ధి చేశారని ప్రశంసించారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్

నిజామాబాద్,ఫిబ్రవరి14:మామున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని హత్య చేసి గెలిచిందని మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికల్లో నైతిక విజయం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలదే అని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నామని నిబంధనలకు విరుద్ధంగా అధికార యంత్రాంగాన్ని దుర్విన యోగం చేశారని అన్నారు. రాత్రింబవళ్లు నోట్ల కట్ట లు పంపిణీ చేశారని, మద్యాన్ని ఏరులై పారించారని ఆరోపించారు. కొన్నిచోట్ల రిగ్గింగ్ చేయడంవల్లే అక్కడ గెలిచారని తెలిపారు. అధికార బలాన్ని ఉపయోగించి ఎన్నికల్లో గెలిస్తే అది విజయం కాదని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ తీరును గమనిస్తున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించామని కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నప్పటికీ, ఆ పార్టీ సాంకేతికంగా విజయం సాధించిందే తప్ప నైతికంగా గెలిచింది బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు.




కాంగ్రె స్ పార్టీ అధికార దుర్వినియోగం చేస్తూ, మద్యం, డబ్బులు, చీర లు పంపిణీ చేసిందని, అన్ని అవాంతరాలను ఎదుర్కొని బీఆర్ఎస్ అభ్యర్థులు వీరోచితంగా పోటీలో నిలిచార న్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ఓడినా, గెలిచినా తాము ఎప్పటికీ ప్రజల పక్షమేనని ఎమ్మెల్యే అన్నారు. అధికార పార్టీ అభ్యర్థులకు బీఆర్ఎస్ అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చారని పేర్కొన్నారు. అధికార దుర్వినియోగం, మద్యం, డబ్బు పంపకాలతో కాంగ్రెస్ పార్టీ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిందని ఆరోపించారు.

# చక్రం తిప్పిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

నిజామాబాద్,ఫిబ్రవరి14 :టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ సొంత మండలం భీంగల్‌లో చక్రం తిప్పారు. రెండు రోజుల ముందు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి పనులను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దీంతో ప్రజాపాలనకు జనం జైకొట్టారు. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి భీంగల్ మున్సిపాలిటీని సవాల్‌గా తీసుకున్నా సక్సెస్ కాలేకపోయారు. బీఆర్ఎస్ నాలుగు స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆర్మూర్ మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగరేయడానికి ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి సర్వశక్తులు ఒడ్డినా 8 చోట్ల మాత్రమే గెలుపు సాధించగలిగారు. 19 స్థానాలు దక్కించుకొని కాంగ్రెస్ మ్యాజిక్ ఫిగర్ సొంతం చేసుకుంది. రెబెల్స్ పోటీలో లేకుంటే మరో మూడు వార్డులు కాంగ్రెస్ కు దక్కేవి. బీఆర్ఎస్ 5 స్థానాలు, మజ్లిస్ ఒక చోట గెలువగా ఇండిపెండెంట్‌లుగా పోటీ చేసిన ముగ్గురు రెబెల్స్ విజయం సాధించారు. 38 వార్డులున్న బోధన్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ 17 వార్డులు కైవసం చేసుకుంది. రెబెల్స్‌తో కొన్ని వార్డుల్లో పార్టీకి నష్టం వాటిల్లింది. మజ్లిస్ గత వైభవాన్ని చాటుతూ 12 స్థానాలు గెలుచుకోగా, బీజేపీ 3 వార్డులకే పరిమితమైంది. బీఆర్?ఎస్? ఐదు వార్డులు గెలువగా కాంగ్రెస్ రెబెల్ ఒకచోట విజయం సాధించారు. బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్‌కుంద మున్సిపాలిటీల్లో కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజార్టీ వచ్చింది. బాన్సువాడలో 19 వార్డులకుగాను 11 , ఎల్లారెడ్డి వార్డులకు 10, బిచ్‌కుందలో 12 వార్డులకు 10 వార్డులను కాంగ్రెస్ కైవసం చేసుకుంది.

# సిపిఐ నేత గిరిప్రసాద్ సతీమణి కమలాదేవి మృతి

**సంతాపం ప్రకటించిన ఎమ్మెల్యే కూనంనేని**



హైదరాబాద్,ఫిబ్రవరి14: సీపీఐ అగ్ర నాయకులు, కామ్రేడ్ నల్లమల గిరిప్రసాద్ సతీమణి నల్లమల కమలాదేవి (87) ఇకలేరు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శనివారం ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లో కన్నుమూశారు. కమలాదేవి భౌతిక కాయాన్ని బంధువులు, పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు, శ్రేయోభిలాషులు సందర్శనార్థం జూబ్లీహిల్స్‌లోని ఆమె పెద్ద కుమార్తె నివాసంలో ఉంచనున్నారు. సాయంత్రం 4 గంటల వరకు అక్కడే ఉంచి తరవాత సాయంత్రం 5-00 గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. నల్లమల కమలాదేవి మృతిపట్ల సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సంతాపం ప్రకటించారు. నల్లమల కమలాదేవి తన భర్త గిరిప్రసాద్‌కు అనునిత్యం వెంట నడిచి ఆయన పోరాటంలో భాగస్వాములయ్యారని అన్నారు. వారి కుటుంబసభ్యులతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని అన్నారు.

# లాయర్ స్వప్న కేసులో నిందితుల అరెస్ట్

రంగారెడ్డి,ఫిబ్రవరి14

మొయినాబాద్ కేతిరెడ్డిపల్లిలో న్యాయవాది స్వప్న హత్య కేసులో పోలీసులు కీలక విషయాలు వెల్లడించారు. చేవెళ్ల కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న అడ్వకేట్ గోటికె స్వప్న ఫిబ్రవరి 4న రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ సమీపంలో దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు శనివారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. న్యాయవాది స్వప్న హత్యకు భూ వివాదమే కారణమని నిర్ధారించారు. హత్యకు పాల్పడిన నలుగురు నిందితులలో ప్రధాన నిందితుడు స్వప్న సొంత అన్న గోటికె రాజు మరో ముగ్గురు సహచరులతో కలిసి హత్యకు కుట్ర చేసినట్లు ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ డీసీపీ యోగేష్ గౌతమ్ చెప్పారు. సర్వే నంబర్ 339లోని 4 ఎకరాల భూమిపై వివాదం. భూమి సర్వే కోసం వెళ్లిన సమయంలో నిందితులు స్వప్నపై దాడికి పాల్పడ్డారు. మొదటగా కారుతో ఢీకొట్టి, తర్వాత రాళ్లు,కర్రలతో దాడి చేసి అనంతరం కత్తితో గొంతు కోసి హత్య చేశారు. దీంతో ఘటన స్థలంలోనే స్వప్న మృతి చెందింది. హత్య అనంతరం ఇన్నోవా కార్, స్కూటీలో నిందితులు పరారయ్యారు. ఇన్నోవా కారు, స్కూటీ సీజ్ చేశారు. నలుగురు నిందితుల మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హత్యకు ఉపయోగించిన కొడవలిని కూడా సీజ్ చేశాం అని డీసీపీ యోగేష్ తెలిపారు.

చెల్లిని చంపిన సొంత అన్న కేసులో మరో వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇప్పటికే స్వప్న అన్న రాజుతో పాటు ఇద్దరి పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. స్వప్న లొకేషన్ వివరాలు ఎప్పటికప్పుడు రాజుకు చేరవేసిన శేఖర్ అనే మరో వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. గతంలోనూ రెండు సార్లు స్వప్నను హత్య చేసేందుకు ప్రయత్నించినట్టు రాజు విచారణలో ఒప్పుకున్నాడు. ఒకసారి కారుతో మరోసారి బుల్డోజర్‌తో స్వప్నను ఢీ కొట్టించే ప్రయత్నం చేశాడు రాజు. హత్య చేసి రోడ్డు ప్రమాదంగా మలిచేందుకు ప్లాన్ చేశాడు. రెండు ఘటనల నుంచి స్వప్న తప్పించుకుంది. సీసీ కెమెరాలు లేని ప్రదేశాలు చూసి స్వప్నను వెనుక నుంచి ఢీ కొట్టేందుకు రాజు ప్లాన్



చేశాడు. ప్లాన్ సక్సెస్ చేసేందుకు తన స్నేహితులు వీరేష్, శివ, శేఖర్ సహాయం తీసుకున్నాడు. ఈ రోడ్డు ప్రమాదం కేసులను హత్యాయత్నం కేసులుగా పోలీసులు మార్చనున్నారు.

# సినిమాపాత్రలలోనివిలన్ వేషధారులేనిజజీవితంలో హీరోలు...

**...!.. అందుకు మొదట ఉదాహరణ మూడు దశాబ్దాల క్రితం మరణించిన డాక్టర్ ప్రభాకర్ రెడ్డి గొప్ప ఉదాహరణ.......!..**
**. సినిమా పాత్రలలో హీరోలుగా ఉంటూ కొట్లాడిమంది అభిమానులను సంపాదించుకొని వేలకోట్లు ఆస్తులు సంపాదించిన హీరోలు సైతం దానధర్మాలు చేయని నేటి రోజులలో ఆనాడు నేటి విలువ ప్రకారము వెయికోట్లు(1000) విలువచేసే ఇళ్ల స్థలాలను దానము చేసిన మహానుభావుడు డాక్టర్ ప్రభాకర్ రెడ్డి ......!..:**

నవతరం: (చిత్రపురి) హైదరాబాద్ :..సినీ నటుడుస్వర్గీయ శ్రీ మందాడిప్రభాకర్ రెడ్డి గారు దానం చేసిన ఆస్తి ఇప్పటి విలువ 1000 కోట్లు పైమాటే

ఆయన సినిమాల్లో విలన్. కానీ, నిజ జీవితంలో హీరో.మనము ఎంతో అభిమానించే రీల్ హీరోల కంటే పెద్ద రియల్ హీరో.

సినిమా కార్మికుల కోసం వారికీ ఉండటానికి ఇళ్ల స్థలాల కోసం ప్రభాకర్ రెడ్డి గారు కోట్ల విలువ చేసే తన భూమిని దానం చేసారు ..అయన వల్లే చిత్రపురి కాలనీ ఏర్పడింది ..

సినిమాలనే నమ్ముకొని జీవనం సాగిస్తున్న సినీ కార్మికులకు గూడు ఇవ్వాలనే ఆలోచనతో ప్రభాకర్ రెడ్డి దానం చేసిన భూమి విలువ అక్షరాలా 1000 కోట్లు పైమాటే . ఇప్పుడు అది ఇంచుమించుగా 1000 కోట్లు వరకు ఉంటుంది అంటున్నారు ..

ఆయన చలవ వల్లే ఇప్పుడు సినీ కార్మికులంతా స్వంతింట్లో ఉంటున్నారు.ప్రభాకర్ రెడ్డి స్వస్థలం ఉమ్మడి నల్గొండ జిల్లాలోని తుంగతుర్తి.

ఎంబీబీఎస్ చదివిన ప్రభాకర్ రెడ్డి డాక్టర్ కావాల్సి యాక్టరయ్యారు.

1961లో చివరకు మిగిలేది సినిమా ద్వారా నటనలోకి అడుగుపెట్టారు. 400పైగా సినిమాల్లో నటించారు. ఇందులో ఎక్కువగా విలన్ పాత్రలు వేశారు. అందుకే ప్రభాకర్ రెడ్డిని చూడగానే విలన్ అనే అభిప్రాయం మనలో చాలా మందికి కలుగుతుంది. జయప్రద మూవీస్ పేరుతో ఆయన సినిమాలు కూడా నిర్మించారు. పలు సినిమాలకు కథలు అందించారు.

ఈ క్రమంలో ఆనాటి హీరోలకు ధీటుగా డబ్బులు సంపాదించారు. చిత్ర పరిశ్రమ మద్రాస్ నుంచి హైదరాబాద్ వచ్చినప్పుడు అప్పటి హీరోలతో పాటు సినిమా ఇండస్ట్రీలో స్థిరపడిన చాలా మంది హైదరాబాద్‌లో స్థలాలు కొనుగోలు చేశారు.

ప్రభాకర్ రెడ్డి కూడా వారితో పాటు గచ్చిబౌలి సమీపంలో పదెకరాల స్థలం కొన్నారు. తన స్థలాన్ని సినిమాలే జీవితంగా బతుకుతున్న సినీ కార్మికులకు దానంగా ఇచ్చారు.

మద్రాస్‌లో ఉన్నప్పుడు కూడా ఆయన సినీ కార్మికులను బాగా చూసుకునే వారు. ఎందరికో తన ఇంట్లోనే ఆశ్రయం ఇచ్చేవారు. పరిశ్రమ హైదరాబాద్‌కు వచ్చాక ఆయన సినీ కార్మికుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ సినీ కార్మికుల సమాఖ్యను ఏర్పాటు చేసి దానికి అధ్యక్షుడిగా పని చేశారు.హైదరాబాద్ వంటి మహానగరంలో సినీ కార్మికుల సగం సంపాదన ఇంటి అద్దెలకే పోతున్నందున వారికి ఒక స్వంతిల్లు ఉంటే బాగుంటుందని అనుకున్నారు.

ఇందుకు గానూ తానే ఒకడుగు ముందుకేసి తన 10 ఎకరాల భూమిని సినీ కార్మికుల ఇళ్ల స్థలాలకు కేటాయించారు. ప్రభుత్వాన్ని ఒప్పించి మరికొంత భూమి ఇప్పించారు. ఇలా సినీ కార్మికుల కోసమే చిత్రపురి కాలనీ ఏర్పాటైంది.

ఇప్పుడు ఇది చుట్టూ సాఫ్ట్‌వేర్ కంపెనీలు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి వాటి మధ్యలో ఉంటుంది. ఈ కాలనీలో ఇళ్ల స్థలాల విలువ విపరీతంగా పెరిగింది. ఈ ప్రాంతంలో ఒక ఎకరం ధర కనీసం రూ.100 కోట్లుపైగా ఉంటుంది అంటే, ప్రభాకర్ రెడ్డి దానం చేసిన స్థలం విలువ ప్రస్తుతం రూ.1000 కోట్లకు పైనే



ఉంటుంది.ప్రభాకర్ రెడ్డి చొరవ వల్ల చిత్రపురి కాలనీలో ఇళ్ల స్థలాలు పొందిన సినీ కార్మికులంతా చిన్న చిన్న ఇళ్లను నిర్మించుకొని ఇంటి అద్దెల బాధను తప్పించుకున్నారు. సంపాదించే డబ్బులతో కుటుంబాన్ని హాయిగా పోషించుకుంటున్నారు.

తమ కోసం ఇంత చేసిన ప్రభాకర్ రెడ్డిని వారు ఎప్పటికీ మరిచిపోరు. అందుకే, ఆయనకు గుర్తుగా తమ కాలనీకి డాక్టర్ ఎం.ప్రభాకర్ రెడ్డి చిత్రపురి కాలనీగా పేరు పెట్టుకున్నారు. 62 ఏళ్ల వయస్సులో 1997లో ప్రభాకర్ రెడ్డి తుదిశ్వాస విడిచారు. సినిమాల కోసం, సినీ కార్మికుల కోసం ఇంత చేసిన ప్రభాకర్ రెడ్డికి ఎందుకో ఇండస్ట్రీలో దక్కాల్సినంత గౌరవం దక్కలేదనే చెప్పాలి. నేడు మంచి చేసే వారికి తగు విధముగా గుర్తింపు రాదని చెప్పుటకు ఎన్నో ఉదాహరణలు ఉన్నప్పటికీ నిజానికి కల్లబొల్లి కబుర్లు చెబుతూ నటించే వారికి నమ్మబలికేవారునేడు అధికముగా ఉన్నారు అన్నది నిజం.

# జర్నలిస్టుల అపరిస్కృత సమస్యల పరిష్కారానికే చలో విజయవాడ

**ఉచిత విద్య.. వైద్యం . పెన్షన్ సదుపాయాలు కల్పించాల్సిందే - అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించండి**

డాబా గార్డెన్స్ విశాఖపట్నం ఫిబ్రవరి 14
రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన అపరిస్కృత సమస్యలు పరిష్కారం కోసమే
చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు తెలిపారు.. శనివారం డాబాగార్డెన్స్ వైజాగ్ జర్నలిస్ట్ ఫోరమ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయులు సమావేశంలో ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న జర్నలిస్టుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు.. గత రెండు ప్రభుత్వాల హయాంలో కూడా ఇళ్ల స్థలాలు.. ఇళ్ల కోసం దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.. అలాగే జర్నలిస్టులు పిల్లలకు ఉచిత విద్యను అందించాలని జర్నలిస్టులకు ఉచిత వైద్యము అందించాలని కోరుతున్నామన్నారు.. ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు పెద్ద ఎత్తున భూములు.. రాయితీలు ఇస్తున్నందున తద్వారా జర్నలిస్టులకు వారి నుంచి విద్య వైద్యం విషయాల్లో సహాయం చేయాలి అన్నారు.. ఇతర రాష్ట్రాల్లో పెన్షన్ పథకం అమలవు తున్న ఆంధ్రప్రదేశ్లో అమలకు నోచుకోలేదన్నారు.. ఇప్పటికే కొన్ని సందర్భాల్లో ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి తదితర మంత్రులకు జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రాలు అందజేశామన్నారు.. చాలావరకు సుదీర్ఘకాలం నుంచి పరిష్కారం కావాల్సి



ఉందన్నారు.. అందువల్ల మార్చి తొలి వారంలో చలో విజయవాడ కార్యక్రమాన్ని భారీగా నిర్వహించి అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సభ నిర్వహిస్తామన్నారు . ఈ సభకు సమాచార పౌర సంబంధాల.. కార్మిక శాఖ మంత్రులను ఆహ్వానించడం జరుగుతుంది అన్నారు.. చలో విజయవాడ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభిస్తుందని అందులో భాగంగా ఉత్తరాంధ్రలో సన్నాహక సమావేశాలు నిర్వహించడం పూర్తి చేసామన్నారు.. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి (ఎన్ఏజే) ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు.. విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ లు మాట్లాడుతూ శ్రీకాకుళం.. విజయనగరం పార్వతీపురం.. అల్లూరి. అనకాపల్లి . విశాఖ జిల్లాల్లో నిర్వహించిన సమావేశాలు పూర్తిగా విజయవంతమైనట్లు చెప్పారు.. జర్నలిస్టుల సమస్యలు



పరిష్కారమే తమ యూనియన్ ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.. ఇటీవల విశాఖ జిల్లాలో నిర్వహించిన ఫెడరేషన్ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభించింది అన్నారు.. అనంతరం ఆంజనేయులు.. గంట్ల శ్రీనుబాబు లను ఘనంగా సత్కరించారు సమావేశంలో విశాఖ జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాస్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఏ. సాంబశివరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. రవికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఈశ్వరరావు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వెంకటేష్,కార్యదర్శి ఖాదర్, ఏపీబీజేఏ అధ్యక్షులు భాషా, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఇ. ఈశ్వరరావు, కార్యదర్శి కె. మదన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్, కార్యదర్శి శ్రీనివాస్‌తో పాటు పెద్ద ఎత్తున కార్యవర్గ సభ్యులు జర్నలిస్టులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కె. పి. వివేకానంద..**

కుత్బుల్లాపూర్, నవతరం: నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయాల్లో నెలకొన్న సమస్యలపై ఈరోజు నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు వీధిలైట్లు, తాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజ్ వంటి మౌలిక వసతుల లోపాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వారి సమస్యలను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే, సంబంధిత అధికారులతో చర్చించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పథకాన్ని అమలు చేశారని గుర్తు చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో నివసిస్తున్న నిరుపేదలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు తన సహకారం ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రాఘవేంద్రరావు, పెద్దిరెడ్డి సుజాత, ఆగం రాజు, బొర్రా దేవి చందు ముదిరాజ్, మాజీ కో-ఆప్షన్ సభ్యురాలు చంద్రగిరి జ్యోతి సతీష్, సీనియర్ నాయకులు సాంబశివరెడ్డి, మేకల మధుసూదన్, దుసకంటి వెంకటేష్, ప్రదీప్, అజయ్ చౌదరి, బిక్షపతి, కాదరయ్య, బొబ్బ శ్రీనివాస్, జశ్వంత్,





విద్యాసాగర్, మహిళా నాయకులు లలిత, అలాగే 2-బీహెచ్కే హౌసింగ్ సొసైటీ నిజాంపేట్ ప్రెసిడెంట్ తల్లారి రాము, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్ నాయక్, 2-బీహెచ్కే హౌసింగ్ సొసైటీ బాచుపల్లి చైర్పర్సన్ మొహమ్మద్ ఫర్జానా సలీం, వారి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ప్రైజ్ మనీ అందజేసిన తిమ్మంపేట సర్పంచ్ తుర్రం శ్రీనివాసరావు



నవతరం ప్రతినిధి ఖమ్మం భద్రాద్రి జిల్లా
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ములకలపల్లి మండలం,చౌటుగూడెం గ్రామంలో కుర్సం ముత్యాలు జ్ఞాపకార్థం గా నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులకు ప్రైజ్ మనీ అందచేయడం జరిగింది. అలాగే క్రీడాకారులను ఉద్దేశించి ఇలాగే క్రీడలతో పాటు విద్యలో కూడా రాణిస్తూ గిరిజన సంస్కృతి సంప్రదాయంలను కూడా పాటించాలి అని తెలిపారు.టోర్నమెటు నిర్వహించిన మేనేజ్మెంట్ వారిని పి ఈ టి లను క్రీడాకారులను అభినందించారు..

## రికవరీ ఏజెంట్ల ఆగడాలకు చెక్.. రాత్రి 7 దాటితే నో కాల్స్!

నవతరం ప్రతినిధి ఖమ్మం భద్రాద్రి జిల్లారుణగ్రహీతలను రికవరీ ఏజెంట్ల వేధింపుల నుంచి రక్షించేందుకు ఆర్బీఐ కఠినమైన ముసాయిదా మార్గదర్శకాలను విడుదల చేసింది. కొత్త
నిబంధనల ప్రకారం, ఏజెంట్లు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు మాత్రమే ఫోన్ చేయాలి లేదా కలవాలి. రాత్రి వేళల్లో ఫోన్ చేయడం, అసభ్య పదజాలంతో దూషించడం, సామాజిక మాధ్యమాల్లో వేధించడం చట్ట విరుద్ధం.నిబంధనలు ఉల్లంఘించే ఏజెంట్లు, బ్యాంకులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్బీఐహెచ్చరించింది.

## కొల్లి. రవికిరణ్ అంటే ఒక బ్రాండ్





నవతరం ప్రతినిధి ఖమ్మం భద్రాద్రి జిల్లా
ఇది ఆయన ఎలా నిర్మించుకున్నడు.ఈ అశ్వారావుపేట లో ఎందుకు ఇంత క్రేజ్ సంపాదించుకున్నాడు.తన రాజకీయ ప్రస్థానంలో నారాయణరాజు దగ్గర నుంచి ఎంతో కష్టపడి ఎంతోమంది పేద ప్రజలకు సేవచేసిన వ్యక్తిగా మండలంలోనే రవికిరణ్ అంటే తెలియని వ్యక్తులు లేరు.ఇటీవల అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసి బి ఆర్ ఎస్ పార్టీ ఇమేజ్ మరియు తన సొంత ఇమేజ్ తో గెలవడం జరిగింది. ఎలక్షన్స్ రిజల్ట్ రావడంతోనే,నేరుగా తను పేటమాలపల్లి లో ఉన్న
డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాల దగ్గరకు వచ్చి విగ్రహాలను శుభ్రం చేయించి పూల మాలలు వేసి తన కన్నా తల్లి ఆశీర్వాదం తీసుకొని ఆ తరువాత కాసాని వెంకటేశ్వరావు కుటుంబాన్ని కలిసి, తర్వాత తన తండ్రి సమాధి వద్దకు వెళ్ళి కొద్దిసేపు గడిపారు.
ఎందుకు తను మందు, మార్బలంతో టపాసులతో ఊరేగింపుగా రాలేదు అనే ప్రశ్న ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యానికి గురి చేసింది.
రవికిరణ్ అనే వ్యక్తి ఈ అశ్వారావుపేట మండలంలో మరో అంబేడ్కర్ పూలే వారసుడిగా తన జీవిత ప్రస్థానాన్ని ప్రారంభించాడని పేద ప్రజలకు ఒక అండగా ఉంటాడని, ఈ అణగారిన వర్గాలను ఒక గొప్ప రాజకీయ మార్గం వైపు నడిపిస్తాడనే ఒక ఆశ అయితే కలిగింది ఆ వద్దు లోని ప్రజల్లో కలిగింది.ప్రతి పేద వాడి వాయిస్ గా ఉంటాడని ఆయన ప్రవర్తన చూస్తే అర్థం అవుతుంది.ఏది ఏమైనా "వంద మంది అసమర్థులు గెలవడం కంటే ఒక సమర్థుడు గెలిచాడు" అనే చర్చ మండలంలో జరగడం విశేషం....
రవికిరణ్ గెలిచాడనే వార్త ప్రతి పల్లెకు చేరింది.చాలా మంది ఇది ఒక్కటి చాలనే సంతోషంలో సంబరాలు చేసుకుంటున్నారు.ఈ రాజకీయ చదరంగంలో రవికిరణ్ అనే వ్యక్తి ఎప్పుడూ పేద వర్గాల కోసం మాత్రమే పనిచేస్తాడని అందరూ అనడం ఓ గొప్ప వరంగా భావిస్తున్నారు.రవికిరణ్కి ప్రతి గ్రామంలో అయన అభిమానులు ఉండటం చాలా గొప్ప విషయం.

# అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ.. పేదలను దోచుకుంటూరారా?



- **విచ్చలవిడిగా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న సిండికేట్ లైసెన్స్ షాపుల తరహాలో మద్యం అక్రమ అమ్మకాలు**
- **అధిక ధరలకు మద్యం విక్రయించే వారిపై పలాస ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలి**
- **అధిక ధరలకు మద్యం విక్రయాలు కొనసాగిస్తే.. ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం**
- **పలాస జిల్లా కేంద్ర సాధన కమిటీ కన్వీనర్ దువ్వాడ శ్రీధర్ (బాబా)**

పలాస, నవతరం: మద్యం పాలసీ గురించి గొప్పలు చెప్పుకునే కూటమి ప్రభుత్వంలో ఎమ్మార్పీ ధరల కంటే పెంచి మద్యం విక్రయాలు చేయడం దారుణమని, ప్రధానంగా పలాస నియోజకవర్గంలో అధిక ధరలకు మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్న సిండికేట్లు పేద ప్రజలను దోచుకుంటున్నారని పలాస జిల్లా కేంద్ర సాధన కమిటీ కన్వీనర్ , ప్రముఖ సామాజికవేత్త దువ్వాడ శ్రీధర్( బాబా) ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన పలాసలో తన నివాసం వద్ద మీడియాతో మాట్లాడుతూ, " ఎమ్మార్పీకి మించి మద్యం అమ్మకాలు చేసినా, బెల్ట్ షాపులు ఏర్పాటుచేసిన మొదటిసారి రూ. 5 లక్షలు జరిమానా విధించాలని, రెండోసారి తప్పు చేస్తే షాపు లైసెన్స్ రద్దు చేయాలి "... అంటూ గతంలో ఎక్సైజ్ శాఖలో సమీక్ష సందర్భంగా మద్యం అమ్మకాలపై సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారని, ఈ హెచ్చరికలను పలాస మద్యం సిండికేట్ వర్గాలు ఏ మాత్రం సీరియస్ గా తీసుకోవడం లేదని దువ్వాడ శ్రీధర్( బాబా) గుర్తు చేశారు. షరా మామూలే అనుకున్నారేమో.. నిబంధనలు పక్కనపెట్టి విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు కొనసాగించడమే కాక గ్రామాలలో కూడా బెల్ట్ షాపులు వీధి వీధినా విస్తరింప చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పలాసలో ఒక ముఖ్య కీలక నేత కను సన్నలలో మద్యం అమ్మకాలు మూడు ఫుల్ బాటిల్స్.. ఆరు బీర్లు అన్నట్లుగా విచ్చలవిడిగా మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. తాగడానికి గుక్కెడు నీళ్లు దొరకని ప్రదేశాలలో సైతం అన్ని వేళల లోను మద్యం అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. మద్యం వ్యాపారంలో ఆరితేరిన ఒక కీలక నేత నిబంధనలకు పాతరే స్తు , దర్జాగా అధిక ధరలకు మద్యం విక్రయాలు కొనసాగిస్తూ, బెల్ట్ షాపులు విస్తరింపచేస్తూ,ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ, మద్యం వ్యాపారం అడ్డు అదుపు లేకుండా కొనసాగిస్తున్న తీరు దారుణమన్నారు. కోట్ల రూపాయల వ్యాపారం కొనసాగడంతో ఎక్సైజ్ శాఖ అధికారుల చేతులలో అక్రమంగా లక్షల్లో సొమ్ములు చేతులు మారడంతో అధికారులు ఏమి పట్టినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. అధిక ధరలకు అమ్మకాలు కొనసాగించడమే కాక వేళా పాల లేకుండా 24 గంటలు విక్రయాలు జరుగుతున్న పలాస సిండికేట్లు ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరలను మించి.. క్వార్టర్ పై రూ. 20 నుంచి 30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని, ఇంతగా మద్యపాన వినియోగదారుల నుంచి దోపిడీ చేస్తున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు లంచాల మత్తులో జోగుతున్నారని ఆయన మండిపడ్డారు. మద్యం దుకాణంలో ఎంఆర్పి కంటే అధిక ధరలకు విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా హెచ్చరించారని ఆయన గుర్తు చేశారు. దేశంలో కొందరు ఎమ్మెల్యేలు అక్రమ కట్టడాలను, బెల్ట్ షాపులను స్వయంగా బుల్డోజర్లతో కూల్చివేసి కఠిన నిర్ణయాలు తీసుకున్న దాఖలాలు ఉన్నాయని, మరి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్న మద్యం సిండికేట్ లపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూస్తామన్నారు.

## అధికారాన్ని అడ్డం పెట్టుకొని గెలిచింది గెలుపే కాదు

- గులాబీ సైనికులు విరోచితంగా పోరాడారు
- వచ్చే హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం
- అన్ని డివిజన్ లను భారాస గెలుచుకుంటుంది
- శేరిలింగంపల్లి యువనాయకులు, భారాస సీనియర్ నేత
- ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి



శేరిలింగంపల్లి, నవతరం: మున్సిపల్ ఎన్నికల్లో భారాస మంచి ఫలితానలు సాధించిందని శేరిలింగంపల్లి యువ నేత, భారాస పార్టీ సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ అన్నారు. భారాస కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని కితాబిచ్చారు. కాంగ్రెస్, బీజేపీని అడ్డుకున్నామన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి కాంగ్రెస్ పార్టీ కొన్ని చోట్ల గెలిచిందన్నారు. ఈ ఎన్నికల్లో గులాబీ కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని, కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అడ్డం పెట్టుకొని చేసిన కుట్రలను తట్టుకొని భారాస 750 పైగా వార్డుల్లో విజయం సాధించిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించామన్న ఆయన.. తమ విజయంతో కాంగ్రెస్ నేతల నోళ్లు మూతపడ్డాయని అన్నారు. చాలాచోట్ల అధికార దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు. డబ్బుతో గెలిచిన ఎన్నికలు ఎప్పటికి నిలబడవన్నారు. వచ్చే హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లోనూ గట్టి పోటీని ఇవ్వడమే కాకుండా.. అన్ని డివిజన్ లను గెలుచుకునేలా పోరాటం చేస్తామని చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

## అక్రమ మట్టి తవ్వకాలు



టేక్మాల్, నవతరం: వాల్టా చట్టానికి వ్యతిరేకంగా ప్రభుత్వ భూముల్లో నుంచి మట్టి తవ్వకాలు జరిపి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వైనం అల్లాదుర్గంలో చోటుచేసుకుంది. మండలంలోని చేవెళ్ల గ్రామ సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో నుంచి అల్లాదుర్గం గ్రామానికి చెందిన వ్యక్తులు అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపి తమ సొంత వ్యాపారానికి పౌల్ట్రీ ఫార్మ్ కు వినియోగించుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన చర్యలు తీసుకుంటామన్న అధికారులు అక్రమ మట్టి తవ్వకాలను చేపడుతున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే..

## ఎక్స్‌లో ఐ అండ్ పిఆర్ ఖాతాకు 70 వేల ఫాలోవర్స్

### రెగ్యులర్ అప్డేట్స్‌తో సోషల్ మీడియాలో విశేష ఆదరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (నవతరం): రాష్ట్ర సమాచార, ప్రజాసంబంధాల శాఖ (ఐ అండ్ పిఆర్) సోషల్ మీడియా ఖాతాలకు ప్రజల ఆదరణ రోజురోజుకీ పెరుగుతోంది. ఎక్స్ ( ట్విట్టర్) వేదికలో ఐ అండ్ పిఆర్ అధికారిక ఖాతా 70 వేల ఫాలోవర్స్ మైలురాయిని అధిగమించింది. ఇటీవలే ఐ అండ్ పిఆర్ డిజిటల్ మీడియా బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించింది. సోషల్ మీడియా వేదికలలో సమయానుకూలంగా సమాచారాన్ని అందిస్తున్నారు. ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వేదికల ద్వారా ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు, కీలక నిర్ణయాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో నిరంతరం పోస్టు చేస్తున్నారు. ఈ క్రమంలో వేల సంఖ్యలో కొత్త ఫాలోవర్స్ ఖాతాలకు చేరడంతో సోషల్ మీడియాలో ఐ అండ్ పిఆర్ ఖాతాల ప్రాచుర్యం మరింతగా పెరిగింది. ఐ అండ్ పిఆర్ సోషల్ మీడియాలో క్రియాశీలకంగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రభుత్వ కార్యక్రమాల సమాచారాన్ని సోషల్ మీడియాలో అప్డేట్ చేయడం పట్ల ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

–టి. వేణుగోపాల్ రెడ్డి,
సీనియర్ జర్నలిస్ట్, 9849536810

## కొత్తగూడెం కార్పొరేట్ ఎన్నికల్లో ఉప్పొంగిన పొంగులేటి,

- **పొంగిన అలలు శిలలైన వైనంలి**
- **22 సీట్లకేపరిమితమైన అధికార కాంగ్రెస్ పార్టీ**
- **డబ్బులుంటే సరిపోవు ఐక్యత ఎంతో అవసరం**
- **అంటున్న ప్రజలు**



నవతరం ప్రతినిధి ఖమ్మం భద్రాద్రి జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పై ఎన్నో ఆశలు పెట్టుకున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశలు అడియాశలుగా మిగిలిపోయాయి.పాలేరు ప్రాంతాన్ని విస్మరించి, తన అడుగు అనుచరులతో కొత్తగూడెంలో పాగా వేయాలని ఉద్దేశంతో సిపిఐ తో చెలిమిని విస్మరించి ఒంటరిగా 60 సీట్లకు పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీకి 22 సీట్లతో సరి చేసుకోవడం దురదృష్టకరమని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నికల్లో పోటీ చేసే విషయంలో కాంగ్రెస్ కమ్యూనిస్టులు పొత్తు కోసం ప్రయత్నించగా సిపిఐ పార్టీ ఈ ప్రాంతంలో 22 సీట్లు కోరగా అందుకు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీనివాసరెడ్డి ససేమిరా అంటూ నిరాకరించారు.

22 సీట్లు సిపిఐ కి ఇచ్చి 38 సీట్లు కాంగ్రెస్ చేసినట్లయితే 60 కూడా కాంగ్రెస్ పార్టీ మరియు మిత్రపక్షమైన సిపిఐ గెలిచి ఉండేది,.కానీ ఒక వ్యక్తి వ్యక్తిగత పోవడం వల్ల సమాజానికే నష్టం జరిగినట్లు ఎన్నికలు రుజువు చేశాయి. జరిగిన నష్టం పోర్చలేనిది

.2023 సంవత్సరం శాసనసభ ఎన్నికల్లో

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐకి కొత్తగూడెం ఒక్క సీటు ఇచ్చి,రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ చేసిన చెలిమి వారికి అధికారాన్ని కట్టబెట్టాయి. రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేశాయి. మునుగోడు ఎన్నికల్లో బి. ఆర్.ఎస్. పార్టీ సిపిఐ తో చేసిన చెలిమి వల్ల అక్కడ ఆ పార్టీ ఎమ్మెల్యే విజయానికి దోహద పడ్డాయి.2023 డిసెంబర్లో జరిగిన ఎన్నికల్లో కెసిఆర్ అహంభావంతో సిపిఐ ని విస్మరించడం వల్లప్రభుత్వాన్ని కోల్పోవడం జరిగిందని ఇది జగమెరిగిన సత్యం అని ప్రజలు అంటున్నారు.

ఇటీవల ఖమ్మం లో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత వసంతాల (100 సంవత్సరాల) విజయోత్సవ సభలోఉత్సాహంగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి సభలో ప్రసంగిస్తూ కేంద్రంలో బిజెపిని గద్దె దించాలంటే కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టులు, కలిసి ఈ దేశంలో చెలిమి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రంలో జరగనున్న భవిష్యత్తు ఎన్నికల్లో కమ్యూనిస్టులు కాంగ్రెస్ పార్టీ కలిసి పోటీ చేస్తుంది అనుకునే, నేపథ్యంలో ఒంటి చేతితో ఎవరితో పొత్తుల సంబంధం లేకుండా గెలుచుకోవాలనే ఉద్దేశంతో బరిలో దూకిన కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం కొత్తగూడెం మున్సిపాలిటీ కార్పొరేషన్ కు ఆర్థిక బలం అంగ బలంతో 60 సీట్ల కైవసం చేసుకుంటామని పోటీ పడుతూ




కేవలం 22 సీట్లు గెలుచుకోవడం దురదృష్టకరమని ఈ ప్రాంత ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు,

కొత్తగూడెం ప్రాంతంలో క్షీణ దశలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ 8 సీట్లు గెలవడం ఆ పార్టీకి ఎంతో బలాన్ని చేకూర్చింది, కాంగ్రెస్ పార్టీ అండతో బరిలో దించిన సిపిఎం పార్టీ పోటీ చేసిన రెండు స్థానాల నుండి కేవలం ఒక చీటికి పరిమితమైంది ఎన్నికల్లోఆ పార్టీ ఉనికి చాటుకున్నదని అంటున్నారు, ఏ ఛాయలు లేని బిజెపి లాంటి పార్టీ ఒక సీటు గెలుచుకోవడం అలాగే (ఇండిపెండెంట్) స్వతంత్ర అభ్యర్థులు

ఐదుగురు గెలవడం

విరు ఏ పార్టీలోకి వెళితే ఆ పార్టీకి బలం చేకూరుతుంది ఒకవేళ సిపిఐ బి ఆర్ ఎస్ కలిసి నట్లయితే సిపిఐ మేయర్, బి ఆర్ ఎస్ వైస్ మేయర్ తీసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయని కొత్తగూడెం ప్రాంత ప్రజలు అంటున్నారు, ఏది ఏమైనప్పటికీ జరగబోయే పరిణామాలు కాంగ్రెస్ పార్టీకి పెద్ద దెబ్బల మారాయని భవిష్యత్తులో కమ్యూనిస్టుల చెలిమి కాంగ్రెస్ పార్టీ వీడకూడదని అంటున్నారు, 1975 కాంగ్రెస్ పార్టీ ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ పెట్టిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఉనికి కోల్పోకుండా అండగా నిలిచింది కమ్యూనిస్టు పార్టీ, నాటి భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి డాంగే జాతీయ పార్టీగా ఉన్న సిపిఐ అనేక సందర్భాలలో కాంగ్రెస్ పార్టీ క్షీణ దశలో ఉన్నప్పుడు అండగా నిలిచి ఆ పార్టీకి బలాన్ని చేకూర్చిందని




అలాగే1983 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను కొత్త మలుపు తిప్పిన ఎన్టీ రామారావు నాదెండ్ల భాస్కరరావు వెన్నుపోటుతో సంక్షోభంలో ఉన్నప్పుడు జరిగిన 1985 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో సిపిఐ సిపిఎం లు చిలిపి చేసి ఆ పార్టీని అధికారంలోకి కట్టబెట్టాయని గెలిచిన ఆ నేపథ్యాన్ని ఈనాటి నాయకులు విస్మరిస్తున్నారని ఈ ప్రాంత ప్రజలు అంటున్నారు,

డబ్బు దర్పణమే కాదు పొత్తుల ఐక్యత కూడా ఎంతో అవసరం అంటూ ఈనాటి రాజకీయలకు ఆ తేడాలు గమనించక ఓటమికి గురి అవుతున్నారని, భవిష్యత్తు రాజకీయ పరిణామాలు సరిచేసుకోపోతే కాంగ్రెస్ పార్టీకి ఈ రాష్ట్రంలో భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ప్రాంత ప్రజలు హెచ్చరిస్తున్నారు.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా సమా ఆలోచన చేస్తూ భవిష్యత్తులో కమ్యూనిస్టుల చెలిమి వీడకూడదని ఈ ప్రాంత ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు,

చూద్దాం ఏదైనా కాలం నిర్ణయిస్తుంది.కాలానికి ఎవరూ అతితూలు కారు .

Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com